ప్రజాశక్తి
గురువారం 26 సెప్టెంబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పెరుగుతున్న అతివృష్టి

రైతులకు దెబ్బమీద దెబ్బ - ముంపు ప్రాంతాల్లోనే మళ్లీ భారీ వర్షాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గతనెల 31న అతి భారీ వర్షాలు కురిసి పంటలు ముంపునకు గురైన ప్రాంతాల్లోనే మళ్లీ భారీ వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత నెల 31న కురిసిన వర్షాలతో ముంపు సమస్య ఏర్పడిన ప్రాంతాలు దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, పొన్నూరు, పెదకాకాని, చేబ్రోలు, కాకుమాను మండలాల్లో గత రెండు రోజుల్లో మళ్లీ భారీ వర్షాలు నమోదయ్యాయి. దీంతో ముంపు ప్రభావం నుంచి కాస్త తెప్పరిల్లిన రెండు రోజులకే మళ్లీ అధిక వర్షాలు నమోదు కావడం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

ప్రధానంగా దుగ్గిరాలలో గతనెల రోజుల్లో 149.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఈనెలలో ఇప్పటి ఇప్పటి వరకు 387.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. గుంటూరు తూర్పులో 130.4 ఎంఎంకు గాను 401.8, గుంటూరు పశ్చిమలో 130 మిల్లీ మీటర్లకు గాను 365.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం గమనార్హం. పెదకాకానిలో 136.2 మిల్లీ మీటర్ల వర్షం అవసరం కాగా ఇప్పటి వరకు 442.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. తెనాలిలో 166 మిల్లీ మీటర్లకు గాను 326.8, తుళ్లూరులో

▶ 2లో



తహశీల్దార్ గోపాలకృష్ణకు వినతి పత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

నిమ్మ, అరటి నష్టాన్ని నమోదు చేయాలి

- తహశీల్దార్‌కు రైతుసంఘం ఆధ్వర్యంలో వినతి
- సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ గోపాలకృష్ణ
- సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉద్యాన పంటలైన నిమ్మ, అరటి తోటల్లోనూ పంట నష్టం నమోదు చేయాలని రైతుసంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు తహశీల్దార్ కెవి గోపాలకృష్ణకు నాయకులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. పంట నష్టపోయిన రైతులు తమగోడును తహశీల్దార్‌కు వివరించిన అనంతరం ఆ శాఖాధికారులతో తహశీల్దార్ ఫోన్ ద్వారా మాట్లాడారు. అంగలకుదురు, సంగంజాగర్లమూడి గ్రామాల్లో నీటమునిగిన నిమ్మ, అరటి పంటలను పరిశీలించకపోవడంపై ఆరా తీశారు. కొల్లిపర మండలంలో నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేసి తెనాలి మండలంలో నీటమునిగిన ఉద్యాన పంటల నమోదు ఎందుకు చేపట్టలేదని అడిగారు. ఇక్కడా నమోదు చేయాలని కోరారు. రైతుల

▶ 2లో

ధరల నియంత్రణకు సహకరించాలి : జెసి

ప్రజాశక్తి - గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ భార్గవతేజ

ఉల్లిపాయ, వంటనూనెల ధరలు నియంత్రించటానికి ఆయిల్ హోల్‌సేల్ డీలర్లు, ఉల్లి వ్యాపారులు సహకరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ కోరారు. ఉల్లిపాయ, వంటనూనెల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. జెసి మాట్లాఉడతూ ఇటీవల వంటనూనెల దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన కారణంగా నూనెల ధరలు కిలోకు రూ.10-15 పెరిగాయన్నారు. అయితే ఇంతకు ముందే దిగుమతి చేసుకున్న నూనెలకు ఈ పెరుగుదల వర్తించదని చెప్పినా వ్యాపారులు వెంటనే నూనెల ధరలు పెంచారన్నారు. ఉల్లి ధరలు కూడా బహిరంగ

▶ 2లో

ప్రపంచం గర్వించదగ్గ కమ్యూనిస్టు సీతారాం ఏచూరి

సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య



సభలో మాట్లాడుతున్న కృష్ణయ్య

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రపంచం గర్వించదగ్గ కమ్యూనిస్లు సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాపం సభ మండల కేంద్రమైన క్రోసూరులోని సిపిఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్నో పోరాటాలను సీతారాం

▶ 2లో

స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్‌కు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు



న్యూజిలాండ్‌లో వరల్డ్ స్కేట్ అసోసియేషన్ నిర్వహించిన అంతర్జాతీయ స్కేట్ ఓషేరియా ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన మంగళగిరికి చెందిన క్రీడాకారిణి జెస్సీ రాజ్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం కలెక్టరేట్‌లో అభినందించారు. అమ్మాయిలు క్రీడల్లో మరింతగా రాణించాలన్నారు. చిన్న వయస్సులోనే 42 మెడల్స్ సాధించటం అభినందనీయమని, భవిష్యత్‌లో బాగా రాణించి దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భముగా జెస్సీ రాజ్‌కు మహావతార్ బాబాజి తాడేకం ఫౌండేషన్ ముంబాయి వారిచే ప్రోత్సాహకంగా అందించిన రు.50 వేలు చెక్కును కలెక్టర్ ద్వారా ట్రస్టీ కో-ఆర్డినేటర్ వై.సాయిసుధ సమక్షంలో జెస్సీరాజ్‌కు అందచేశారు. జెస్సీరాజ్ తల్లిదండ్రులు సురేష్, రాధ, డిపిఒ కె.శ్రీదేవి పాల్గొన్నారు.

రైతుకు పెట్టుబడి సాయం ఇంకెప్పుడు

వార్తలు 4, 5 వ పేజీల్లో



బాలికను వేధించిన కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని ఆత్మకూరుకు చెందిన బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్న కేసులో అదే గ్రామానికి చెందిన చింతలచెరువు జగపతిబాబు అలియాస్ జకరయ్యను రూరల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుణ్ణి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ వెంకట్ చిరుమామిళ్ల తెలిపారు.

వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా రాంబాబు

నరసరావుపేట, గుంటూరు లోక్‌సభ పరిశీలకులుగా మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులుగా మాజీ మంత్రి అంబటి రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా నాయకులతో ఆ పార్టీ అధినేత జగన్ బుధవారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డిని గుంటూరు, నర్సరావుపేట లోక్‌సభ స్థానాలకు పార్టీ పరిశీలకునిగా నియమించారు. మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్తగా దొంతిరెడ్డి వేమారెడ్డిని నియమించారు. వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా మోదుగుల వేణుగోపాలరెడ్డిని నియమిస్తారని ప్రచారమైనా కొంతమంది నాయకులు అడ్డుకున్నారని తెలిసింది. మాజీ మంత్రి విడదల రజని జిల్లా అధ్యక్ష పదవిని స్వీకరించడానికి విముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ పరిస్థితుల్లో మధ్యే మార్గంగా అంబటి రాంబాబు పేరును తెరపైకి తెచ్చారు. మోదుగులను వ్యతిరేకించిన నాయకులు రాంబాబుకు మద్దతు పలికారు. మెజార్టీ అభిప్రాయం మేరకు రాంబాబుకు జిల్లా అధ్యక్ష పదవిని కేటాయించారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసిన మురుగుడు లావణ్యను తప్పించి గతంలో ఆళ్ల రామకృష్ణారెడ్డిని వ్యతిరేకించిన వేమారెడ్డికి సమన్వయకర్త బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశమైంది. ఆర్కే గ్రూపును దాదాపుగా పక్కన పెట్టారని చర్చ జరుగుతోంది. సమావేశంలో ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, మురుగుడు హనుమంతరావు, మాజీ మంత్రులు రజని, సుచరిత, అంబటి రాంబాబు, నాయకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఎ.మురళీ, శివకుమార్, నూరిఫాతిమా, ఎం.శేషగిరిరావు పాల్గొన్నారు.



అభివృద్ధి పథంలో సత్తెనపల్లి నియోజకవర్గం : ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని కుందురువారిపాలెం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం బుధవారం నిర్వహించగా సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ కూటమి పార్టీల నాయకుల సహకారంతో సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేరుస్తామని చెప్పారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం దీపావళి సందర్భంగా 3 సిలిండర్లను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడిఒ విలియమ్స్, గోళ్లపాడు సర్పంచ్ జి.అప్పమ్మ, టిడిపి నాయకులు బి.నాగేశ్వరరావు, జి.కోటేశ్వరరావు, డి.నాగేశ్వరరావు, ఆర్.మధుబాబు, ఎస్.వెంకట్రావు, ఎ.కృష్ణ, మాబుసుభాని, ఎన్.శివ, ఎస్.గోపాలరావు, ఎస్.పవన్ కుమార్, ఎం.రామ్మోహన్‌రెడ్డి, నారాయణ, భద్రం, మల్లికార్జున, శ్రీను పాల్గొన్నారు.

నూర్ బాషాల అభ్యున్నతికి రూ.100 కోట్లు

ప్రజాశక్తి - మాచర్ల :

నూర్ బాషా సంఘీయుల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100 కోట్లు కేటాయిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించటం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల నూర్ బాషా సంఘం నాయకులు, ఎమ్మెల్యే కలిసి పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల బుధవారం పూలమాలలసి నివాళులర్పించారు. చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు, నాయకులు వై.కేశవరెడ్డి, అనంతరాములు, నూర్ భాషా సంఘ సభ్యులు షేక్ బాదన్‌బాయి, షేక్ రషీద్, సైదా, మౌలాలి, ముత్యంజానీ, పవన్ టైలర్, సైదా టైలర్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఇటీవల మరణించిన మండలంలోని జమ్మలమడకకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు మున్నా పొంగులు కుటుంబాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పరామర్శించారు. పొంగులు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ప్రపంచం గర్వించదగ్గ కమ్యూనిస్టు సీతారాం ఏచూరి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారని గుర్తు చేశారు. సిపిఎం కేంద్ర నాయకత్వం రూపొందించిన పలు కీలక అంశాల్లో సీతారాం ఏచూరి ముఖ్యభూమిక పోషించారని, సిపిఎం అంతర్జాతీయ విభాగం బాధ్యునిగా వివిధ అంతర్జాతీయ కమ్యూనిస్టు, ప్రగతిశీల శక్తుల వేదికలపై మాట్లాడారని అన్నారు. రాజ్య సభలో సామాన్యుల సమస్యలను ప్రస్తావించారని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో కమ్యూనిస్టులకు ప్రజలు పట్టం గడుతున్నారని, ఆ దశ భారతదేశంలోనూ వస్తుందంటూ పదేపదే సీతారాం ఏచూరి ఉద్ఘాటించేవారని అన్నారు. ఎన్నో అంశాలపై కూలంకుషంగా అధ్యయనం చేసి ప్రభుత్వాలను నిలదీసిన ఆయన్ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు, నాయకులు వి.హనుమంతరావు, ఆర్.వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పెరుగుతున్న 'అతి'వృష్టి

(మొదటి పేజీ తరువాయి)


145.7కి గాను 326.8, మంగళగిరిలో 166.8కి గాను 300.4, తాడికొండలో 140.5 మిల్లీ మీటర్లకు గాను 374.8 వర్షపాతం నమోదు అయింది. సెప్టెంబరులో జిల్లా మొత్తం 145.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండా ఇప్పటి వరకు 303 మిలీ మీటర్ల సగటు వర్షపాతం నమోదు అయింది. గత మూడు నెలల కాలంలో సాధారణ వర్షపాతం కన్నా ఎక్కువగానే నమోదైంది. అయితే సెప్టెంబరులో అతివృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి.

గత నెల 31న కురిసిన అతి భారీ వర్షాల ప్రభావంతో జిల్లాలో తొలుత 83 వేల ఎకరాల్లో వ్యవసాయ, 9 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అధికారులు అంచనా వేశారు. ఈమేరకు కేంద్ర బృందానికి నివేదిక సమర్పించారు. అయితే నాలుగు రోజుల తరువాత మళ్లీ అంచనాలు మార్చారు. 41,400 ఎకరాల్లో వ్యవసాయ పంటలు, 5 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని తేల్చారు. అయితే ముంపు వల్ల 33 శాతం తక్కువ నష్టం జరిగితే పరిహారానికి అర్హులు కాదని తేల్చిన అధికారులు తక్కువ నష్టం జరిగిన ప్రాంతాల్లో కొన్ని మెళ కవులు పాటిస్తే పంటలు నిలదొక్కుకుం టాయని అధికారులు తెలిపారు. పొలాల్లో పంట ముంపు నుంచిపూర్తిగా బయటకు రాకుండా మళ్లీ భారీ వర్షం కురవడం రైతులను కలవర పరుస్తుంది. ముంపు సమస్య ఎదుర్కొన్న చేబ్రోలు మండలంలో సోమవారం ఉదయం నుంచి మంగళ వారం ఉదయం మధ్య కాలంలో 106.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. దీంతో ముంపులో ఉన్న పొలాల్లో నష్టం మరింత పెరిగిందంటు న్నారు. అలాగే వట్టి చెరకూరులో కూడా 53.6 మిల్లీమీటర్ల వర్షపాతం రైతులను కలవరపర్చింది. అలాగే పల్నాడు జిల్లాలో చిలకలూరిపేట, పిడుగురాళ్ల, అమరావతిలో కూడా భారీ వర్షం కురిసింది.

మంగళవారం ఉదయంనుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు జిల్లాలో కురిసిన వర్షపాతం వివరాలు ఇలాఉన్నాయి.

వర్షపాతం వివరాలు

దుగ్గిరాల	97.8
కాకుమాను	92.2
పొన్నూరు	79.2
గుంటూరు పశ్చిమ	72.0
పెదనందిపాడు	70.4
పెదకాకాని	66.2
గుంటూరు ఈస్టు	58.2
కొల్లిపర	42.6
తెనాలి	32.2
తుళ్లూరు	30.8
ఫిరంగిపురం	27.6
చేబ్రోలు	24.0
తాడికొండ	19.8
తాడేపల్లి	16.4
పత్తిపాడు	9.4
మేడికొండూరు	9.2
పల్నాడు జిల్లా	
చిలకలూరిపేట	75.2
పిడుగురాళ్ల	54.4
అమరావతి	40.8



హామీలను విస్మరిస్తే వైసిపి గతే కూటమికి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అధికారంలోకి రావడం కోసం సూపర్ సిక్స్‌తో పాటు అనేక హామీలు గుప్పించి, ఇప్పుడు వాటిని అమలు చేయకుండానే 100 రోజుల పాలన అద్భుతమని ఆర్భాటపు ప్రచారాలు మానుకోవాలని కూటమి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.ఎ.సుధాకర్ సూచించారు. హామీలు అమలు చేయాలని కోరుతూ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు మంచి పరిపాలన అందించాలన్నారు. లేకుంటే వైసిపికి పట్టిన గతే పడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పలు నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు ఎం.రాధాకృష్ణ వేదాద్రి, జ్ఞాన్‌రాజ్‌పాల్, డాక్టర్ వై.రామచంద్రరెడ్డి, సిహెచ్.చంద్రపాల్, సిహెచ్.శ్రీనివాస్, బాషా, పిసిసి డెలిగేట్ సీదా కృష్ణ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలకు నిత్యావసర సరుకుల వితరణ



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చిలకలూరిపేటకు చెందిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు 50 కిలోల బియ్యం, 10 కిలోల కందిపప్పు, 10 కిలోల శనగ నూనెను బుధవారం అందచేశారు. 30 మందికి టవల్స్, స్నాక్స్ అందించారు. అమెరికాకు చెందిన పున్నా శ్రీదేవి వారి కుమార్తె అమృత ఇచ్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంతో వీటిని సమకూర్చారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గట్టు సరోజినీ, కార్యదర్శి నార్నె జయలక్ష్మి, మాజీ అధ్యక్షులు టి.రమాదేవి, డి.రమాదేవి పాల్గొన్నారు. దాతలకు ఆశ్రమ నిర్వాహకులు కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా సూచించారు. నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని కళాశాల ఆడిటోరియంలో సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యనందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్ సుధీర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విదార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశామన్నారు. ప్రెషర్స్ డే సంధర్భంగా నిర్వహించిన



ప్రతిభ చాటిన విద్యార్థిని సత్కరిస్తున్న కాలజీ యాజమాన్యం

ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కమిటీ వైస్‌ప్రెసిడెంట్ పెనుగొండ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహనరావు, కూనిశెట్టి లక్ష్మయ్య, వక్కలగడ్డ కోటేశ్వరరావు, బత్తుల వెంకట మురళీధరరావు, తాడేపల్లి భావన్నారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాససాయి అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధరల నియంత్రణకు సహకరించాలి : జెసి

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్‌లో రూ.60 పైన ఉండటం సామాన్యుడిని కలవరపెడుతోందని అన్నారు. సామాన్య ప్రజలకు సరసమైన ధరలలో నిత్యావసర సరుకులు అందజేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అందుకు తగినట్లుగా వ్యాపారులూ వారి అసోసియేషన్లతో చర్చించుకొని సవివరంగా తెలియజేస్తే స్పెషల్ కౌంటర్ల ద్వారా బియ్యం, కందిపప్పు అందిస్తున్న మాదిరిగా వంట నూనెలకూ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉల్లి, టమాటాకు కొత్త పంట రావడం మొదలైందని, కొద్దిరోజులలో వాటి ధరలు నియంత్రణలోకి వస్తాయని మార్కెటింగ్ శాఖాధికారులు తెలిపారు. నూనెల స్టాక్ ఉన్నా కృత్రిమ కొరత సృష్టిస్తే సంబంధిత శాఖలు చర్యలు తీసుకుంటాయని జెసి హెచ్చరించారు. తుపాను, వరదల కారణంగా రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు కూడా కేవలం లాభాపేక్షతో కాకుండా ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రయత్నించాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వ్యాపారుల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిమ్మ, అరటి నష్టాన్నీ నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

అనంతరం రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ వరదలు కారణంగా నష్టపోయిన అరటి, నిమ్మ తోటలకు పంట నష్టాన్నిబట్టి ఎకరానికి రూ.50 నుంచి రూ.లక్ష వరకూ నష్టపరిహారం ఇవ్వాలని, వరికి ఎకరానికి రూ.25 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.14, రూ.10 వేలు ఏ మాత్రమూ సరిపోదన్నారు. నీళ్ల నిలిచి చచ్చిపోయిన నిమ్మ చెట్లు స్థానంలో తిరిగి మొక్కలు నాటిన నాలుగేళ్లకు కాపు వస్తుందని, అప్పటివరకూ నష్టాన్ని ఎవరు బరిస్తారని అంగలకుదురు నిమ్మ, అరటి రైతులు వి.ఆదినారాయణ, పి.శ్రీనివాసరావులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాడిరైతు సంఘం అధ్యక్షులు వి.తబిత మాట్లాడుతూ 2023 రబీ జొన్న నష్టపరిహారం ఇప్పటివరకూ ఇవ్వలేదన్నారు. వాస్తవ సాగుదరులకు నష్టపరిహారం ప్రకటించాలని, పాడి రైతులకు బ్యాంకుల ద్వారా రూ.లక్ష వరకూ హామీలేని రుణం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎం.శివకుమారి, కె.శ్రీనివాసరావు, కె.శకుంతల, టి.ఝాన్సీ, ఎం.శ్యాంబాబు, కె.రామకృష్ణ, శాంతకుమారి, నాగేశ్వరరావు, మేరిమ్మ పాల్గొన్నారు.

పద్మవిభూషణ్ సచ్చిదానందమూర్తి పేరుతో ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల



వర్సిటీలో పోస్టల్ కవర్ విడుదల చేస్తున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయులు, తదితరులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పద్మ విభూషణ్ ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి పేరిట ప్రత్యేక పోస్టల్ కవర్ ను నర్సరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి నందమూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో ఏషియన్ ఫిలాసఫీస్ డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తి రావు అధ్యక్షత వహించి సచ్చిదానందమూర్తి సేవలను కొనియాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ సచ్చిదానందమూర్తి 14వ ఏటనే రచనలు రచించిన మేధావి అని కొనియాడారు. మానవ జీవన విధానాన్ని తన రచనలతో విపులంగా వివరించారని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తి అని నేటి యువత ఆయన సూచించిన ఫిలాసఫీని అనుసరించాలని సూచించారు . ఫిలాసఫీని ప్రపంచంలో ఉన్న మేధావులు వారి నిత్య జీవన ప్రయాణంలో ఒక భాగంగా చేసుకోవడం వలనే బాగా రాణిస్తున్నారని పేర్కొన్నారు . ఆయన చివరి రోజుల్లో ఎంతో సహజమైన జీవితాన్ని గడిపి మరణించారని అంతటి గొప్ప వ్యక్తి జీవితాన్ని విద్యార్థులు అధ్యయనం చేసి మార్గదర్శిగా ఎంచుకొని ఆయన లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు మాట్లాడుతూ కొత్త సచ్చిదానందమూర్తి తత్వ శాస్త్రానికి కొత్త భాష్యం చెప్పిన ప్రఖ్యాత తత్వవేత్త అని, భారతీయ తత్వ శాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేశారని పేర్కొన్నారు. చైనాలో సైతం సచ్చిదానందమూర్తి సేవలు అందించడం, ఆయన ప్రతిభకు నిదర్శనమని భారతీయ తత్వవేత్త భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ తో తాత్విక అంశాల గురించి విపులంగా చర్చించే వారని తత్వ శాస్త్రాన్ని సామాన్యులకు అర్థమయ్యేట్లు వివరించడంలో ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన విజయవాడ ప్రాంతీయ పోస్ట్ మాస్టర్ జనరల్ డి ఎస్ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ భారతీయ తత్వవేత్తల్లో ప్రముఖులైన ఆచార్య కొత్తా సచ్చిదానందమూర్తి పేరట ప్రత్యేక పోస్టల్ కవర్లను విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కే. రత్న షీలా మణి , వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సిహెచ్. స్వరూపారాణి, ఆచార్య కె .వీరయ్య , ఆచార్య పి .సిద్దయ్య , ఆచార్య ఏ .ప్రమీల రాణి , అధ్యాపక సంఘం, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వ కృషి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్, బి.రామాంజనేయులు అన్నారు. బుధవారం స్వర్ణాంధ్ర- 2047 విజన్ డాక్యుమెంట్‌లో బుడంపాడు, పాత గుంటూరులో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2047నాటికి ఆంధ్రప్రదేశ్ ఏవిధంగా అభివద్ధి చెందాలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికే వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుడంపాడులో అంతర్గత రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పీకలవాగు గండ్లు పై సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామని తెలిపారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వ వందరోజుల పాలనలో పెన్షన్‌ల పెంపు, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం, మెగా డిఎస్సీ, వరదల కారణంగా పునరావాస కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచారన్నారు. స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోసం ప్రజలు తమ సెల్ ఫోన్‌లో సచివాలయ సిబ్బంది అందించే కరపత్రాల్లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ అభిప్రాయాలను తెలియచేయాలన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమం రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఉంటాయన్నారు. 100 రోజుల పాలనపై ప్రజల్లో అద్భుత స్పందన ఉందన్నారు. అనంతరం ఆయా సభల్లో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్.సజిలా, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కష్ణయ్య, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

విచారణకు హాజరైన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

గుంటూరు జిల్లా మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పై జరిగిన దాడికి సంబంధించిన కేసులో భాగంగా బుధవారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని, విజయవాడ కు చెందిన న్యాయవాది బొగ్గు గవాస్కర్ లను మంగళగిరి రూరల్ సర్కిల్ పోలీసు స్టేషన్ కార్యాలయంలో అధికారులు బుధశారం విచారించారు. విచారణ అనంతరం రూరల్ సిఐ శ్రీనివాస్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనలో నిందితుల పాత్ర ఎంతవరకు ఉందనే విషయం దిశగా విచారించామని విచారణలో వీరు తెలియజేసిన సమాధానాలు మాకు ఉన్న వాస్తవ సమాచారంతో సరిపోవటం లేదని అన్నారు. ఈ కేసుకు సంబందించి వీరికి సుప్రింకోర్టు వారి ఇంటీరియమ్ ప్రొటక్షన్ ఆర్డర్ ఉండటంతో వారు వినియోగస్తున్న సెల్ ఫోన్లు ను పోలీస్ వారికి స్వాధీనపరచటంలో సముఖత చూపటలేదని కోర్టు ఉత్తర్వు ప్రకారంగా నడుచుకుంటామని తెలిపారు. గతంలో వారు ఇచ్చిన చిరునామాలో ఉండటం లేదని పొంతలేని సమాధానాలు చెబుతున్నారని తెలిపారు. దాడి జరిగిన రోజున దాడిలో పాల్గొన్న కొంతమంది వ్యక్తులకు నగదు కూడా ఇచ్చారని సమాచారం ఉండటంతో వీరి బాంకు లావాదేవీలపై కూడా దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు .మొత్తానికి వీరు మా దగ్గర ఉన్న వాస్తవ సమాచారానికి వీరు తెలియజేస్తున్న అంశాలు , ఇచ్చే సమాధానాలకు వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన తెలియజేసారు.

విద్యుత్ తీగలు చోరీ

ప్రజాశక్తి-తాడికొండ

స్థానిక అడ్డ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న విల్లాస్‌లో విద్యుత్ తీగల చోరీ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఎస్ఐ ఎం జోజి వివరాల ప్రకారం అడ్డరోడ్డు వద్ద ఉన్న విల్లాస్ నిర్వాహకులు మారుతి శనివారం పని ముగించుకొని సామానులను ఒక గదిలో భద్రపరిచారు. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం పని ప్రదేశానికి వెళ్లి చూడగా సామానులు భద్రపరచిన గది తాళాలు పగలగొట్టి ఉండడం గమనించి లోపల చూడగా విద్యుత్ తీగలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. చోరికి గురైన తీగలు షుమారు రెండు లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. మారుతి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గేదెలు అపహరణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం గోరంట్ల గ్రామంలో గుర్తు తెలియని దుండగులు పాడి గేదెలను అపహరించుకు పోయారు. గ్రామానికి చెందిన మద్దిగుంట్ల నరసింహారావుకు చెందిన మూడు గేదెలలను మంగళవారం రాత్రి అపహరించుకు పోయారు. బాధితుడు నరసింహారావు సత్తెనపల్లి రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పాఠశాల స్థాయిలో చెకుముకి పరీక్షలు

ప్రజాశక్తి - వినుకొండ

జనవిజ్ఞాన వేదిక (జెవివి) సైన్స్ సంబరాల్లో భాగంగా స్థానిక జెడ్‌పి బాలికల పాఠశాలలో చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష బుధవారం నిర్వహించారు. ప్రశ్నాపత్రాలను జెవివి అధ్యక్షులు జి.కమలారామ్, ఉపాధ్యక్షులు ఎల్.యన్.రావు ఆవిష్కరించారు. పాఠశాల స్థాయిలో 8, 9, 10 విద్యార్థుల నుండి ముగ్గురు ప్రతిభావంతులని ఎంపిక చేసి మండల స్థాయిలో అక్టోబర్ ఒకటో తేదీన పరీక్ష నిర్వహిస్తామని జెవివి కార్యదర్శి బి.రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగలక్ష్మి, రమేష్, శేఖర్, సిద్దిక్, పట్టాభి పాల్గొన్నారు.

అమరావతి ఎంపిడిఒగా పార్వతి

ప్రజాశక్తి - అమరావతి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఒ)గా టి.పార్వతి బుధవారం విధులు చేపట్టారు. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన పి.ఉమాదేవి బదిలీపై కారంపూడికి వెళ్లగా ప్రకాశం జిల్లా బేస్తవారిపేట ఎంపిడిఒగా పని చేస్తున్న పార్వతి బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతన ఎంపిడిఒను ఎంపిపి ఎం.హనుమంతరావు, ఇతర అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



అభివృద్ధికి సహకరించండి : ఎంపిపి

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపిపి బి.మీరయ్య కోరారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిడిఒ రామకృష్ణ మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తహశీల్దార్ దానియేలు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

25 మంది విద్యార్థులకు దృష్టిలోపాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన రొంపిచర్ల జెడ్‌పి పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ కె.మురళీకృష్ణ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను



వివరించారు. కంటి పరీక్షలు నిర్వహించినవారిలో 25 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో కళ్లజోళ్లు పంపిణీ చేస్తామన్నారు. హెచ్‌ఎం బిఎం సుభానీ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వినుకొండ మండలం తిమ్మాయపాలెం సచివాలయం వద్ద ధర్నా



పెదకూరపాడులో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

రైతుకు పెట్టుబడి సాయం ఇంకెప్పుడు

అన్నదాత సుఖీభవ రూ.20 వేలతోపాటు పంట నష్టపరిహారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో వినతులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేలను సత్వరమే వారి ఖాతాల్లో వేయాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు కలిసి తహశీల్దార్ దానియేల్‌కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శేషారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం కౌల్దార్లలో ఓసీలకు పెట్టుబడి సాయాన్ని నిరాకరించిందని, ప్రస్తుత ప్రభుత్వం కౌల్దార్లందరికీ ఎలాంటి నిబంధనలూ లేకుండా సాయం అందించాలని కోరారు. పథకం విధి విధానాలను వెంటనే ప్రకటించాలని, వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని, ఈ-క్రాప్‌లో నమోదు చేయని పంటలను కూడా గుర్తించి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2014-19 సంవత్సరంలో రైతుల రుణ మాఫీని చివరి రెండు విడతల అమలు చేయలేదని, రూ.2 లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో పెదకూరపాడు, లింగంగుంట్ల సర్పంచ్‌లు జి.రాజు, ఎస్.వెంకటేశ్వర్లు, నాయకులు కె.అప్పారావు, వెంకటేశ్వర్లు, ఆర్.వేణు, ఎ.జయచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, బి.రత్తయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రైతు, కౌలురైతు సమస్యలపై స్థానిక చెరువు కట్ట బజార్‌లోని సచివాలయం వద్ద ఆయా సంఘాలు ధర్నా చేసి అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాయి. రైతు సంఘం



పిడుగురాళ్లలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నాయకులు టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయానికి పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేస్తున్నారని, వారికి పెట్టుబడి సాయం ఇవ్వాలని కోరారు. ఎరువులు, విత్తనాలు ప్రభుత్వమే సబ్సిడీకి సరఫరా చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు మద్దతు ధరలు, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కోరారు. కౌల్దార్లందరికీ గుర్తింపు కార్డులు, రుణాలు మంజూరు చేయాలన్నారు. ధర్నాలో రైతు సంఘం నాయకులు డి.వెంకటేశ్వర్లు, సిహెచ్.కోటేశ్వరరావు, సిహెచ్.వెంకట శివరావు, కె.వెంకటేశ్వర్లు, సిమెచ్.వెంకటప్పయ్య, ఎస్.సత్యం, కె.శ్రీను, కె.నరసింహారావు, లక్ష్మయ్య, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలను ఇంకా ఇవ్వలేదని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు ఆర్.మునివెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ మేరకు మండలంలోని తిమ్మాయపాలెం సచివాలయం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే జూన్‌లోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి ఇస్తామని ఎన్నికలప్పుడు చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజను ప్రారంభమై మూణ్ణెల్లు గడుస్తున్నా ఇప్పటివరకు రైతులు సహాయం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ-క్రాప్ నమోదుకు గడువు పెంచాలని కోరారు. పల్నాడు ప్రాంతానికి సాగర్ నీరు విడుదల కావడం ఆలస్యమైనందున రైతులు పంటలను ఇప్పుడే వేస్తున్నారని అన్నారు. ఆలస్యంగా పంటలు వేస్తున్న రైతుల పేర్లు కూడా ఈ-క్రాప్ లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తిమ్మాయపాలెంలో కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉందని, నుకొండ నుండి తిమ్మాయపాలెం, కుమ్మరిపాలెం వైపుగా దొండపాడు వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు నిలిచి రాకపోకలు ఇబ్బందిగా ఉందని చెప్పారు. ఈ మేరకు సచివాలయం కార్యదర్శి బోట్లపాలెం అబ్దుల్ ఖాదర్ జిలానీకి వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు బి.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బి.కోటయ్య, వెంకటప్పయ్య, వెంకాయమ్మ, పెద్ద యోగయ్య, అంజమ్మ, బాలకోటయ్య పాల్గొన్నారు.

పలు క్రీడాంశాల్లో జట్లు ఎంపిక



ప్రజాశక్తి - కారంపూడి

మాచర్ల నియోజకవర్గ స్థాయి అండర్-14, అండర్-17 బాల బాలికలకు జట్ల ఎంపికలు స్థానిక బ్రహ్మానాయుడు జెడ్‌పి పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలూ ఆడాలని, క్రీడల వల్ల శారీరకంగానూ, మానసికంగా ధృడంగా ఉంటారని చెప్పారు. చదువు, ఆటలు రెండింటిల్లో రాణించినవారు లక్ష్యాన్ని చేరుకోగలరని, భవిష్యత్తుని మంచిగా తీర్చిదిద్దుకోగలుగుతారని చెప్పారు. క్రీడల్లో ప్రతిభ చూపితే ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలు ఉంటాయని తెలిపారు. పట్టుదలతో ఎదిగి పాఠశాల, పుట్టిన ఊరుకు, ప్రాంతానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు.

ఇదిలా ఉండగా నియోజకవర్గ స్థాయిలో ఐదు మండలాల నుండి 250 మంది బాలబాలికలు పోటీలకు హాజరవ్వగా ఉత్తమ ప్రతిభ కనబరిచినవారిని జట్టుకు ఎంపిక చేసినట్లు నియోజకవర్గ క్రీడా కో-ఆర్డినేటర్ ఎక్స్‌మాస్ జాన్, పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి పీడీ స్వర్ణరాజు తెలిపారు. పోటీలను జాన్‌తోపాటు బి.ప్రసాద్, కె.రవి, వేణు, స్వర్ణరాజు పర్యవేక్షించారు. ఎంపికైన వారు జిల్లాస్థాయిలో అక్టోబర్ 1న స్థానిక బ్రహ్మానాయుడు పాఠశాలలో జరిగే పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ బాలు నాయక్, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు మోదిన్ సా, పిఇటిలు పాల్గొన్నారు.

గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వినుకొండ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23, 24 తేదీల్లో జరిగిన ఆటల పోటీల్లో అండర్-14, అండర్-17 స్థాయిలో తమ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని గీతమ్స్ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణవేణి బుధవారం తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో అభినందన



సభ నిర్వహించగా కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ ఖోఖో అండర్-14 జట్టుకు ఎం.యోగి రంజిత్, కె.అక్షిత్, పి.అభిరామ్, అండర్-17 జట్టుకు ఎన్.సాయి చరణ్‌రెడ్డి, ఎం.అభినాష్‌రెడ్డి, ఎస్.ప్రమోద్, కెఎల్‌వి సాయి గణేష్, కె.అభిలాష్‌రెడ్డి ఎంపికైనట్లు చెప్పారు. వాలీబాల్ అండర్-17 జట్టుకు ఎ.బాలనందీశ్వర్‌రెడ్డి, ఎల్.ఆనంద్ ఎంపికవగా అథ్లెటిక్స్ 800 మీటర్లలో ప్రథమ స్థానం, 1500 మీటర్లలో ద్వితీయ స్థానాన్ని ఎన్.సాయి చరణ్‌రెడ్డి సాధించినట్లు తెలిపారు. అండర్-17 లాంగ్ జంప్‌లో ఎం.మనోహర్ తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. వీరిని పిఇటిలు సూర్య ప్రకాష్, గోపి, సాల్మన్, వీరాంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లాస్థాయిలోనూ మంచి ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

నిండా మునిగారు... నష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలి

తహశీల్దార్ కార్యాలయాల వద్ద రైతు, కౌలురైతు సంఘాల ఆందోళన



దుగ్గిరాలలో ధర్నా

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకర్ కోరారు. బుధవారం దుగ్గిరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు, కౌలురైతు, వ్యకాస ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. పంట నష్టపోవటమే గాక మోటార్‌లు నీటిలో మునిగి పనికి రాకుండా పోయాయన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు వరికి రూ. 25 వేలు, వాణిజ్య పంటలకు రూ.లక్ష , మోటారుకు రూ.పదివేలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20వేలు రైతుల ఖాతాలో జమ చేయాలని, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పందుల ద్వారా మురుగు కాలువలలో గుర్రపు డెక్క తూటి కాడ తొలగించే కాలువలు మరమ్మతులు చేయించాలని కోరారు కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వై బ్రహ్మేశ్వర రావు, ఎన్ యోగేశ్వరరావు, అద్దంకి పాములు శేషగిరి చంద్రశేఖర రావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

కౌలు రైతు, రైతు సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిరంగిపురంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆ సంఘాల నాయకులు, రైతులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైర గాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు అయ్యిందని, రైతు, కౌలు రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకులు, వడ్డీవ్యాపారుల చుటూ తిరగవలసి వస్తుందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ రూ.20వేలు పెట్టుబడి సాయం ఎంత ఉపయోగపడుతూ ఉన్నది కనుక తక్షణమే ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు, రైతులకు పంటలకు ఉచిత బీమా కల్పించాలని రెండు లక్షల వరకు ఉన్న బ్యాంకు రుణాలను రద్దు చేయాలని, వ్యవసాయ మోటర్లకు మీటర్ల వద్దు. జీవో నెంబర్ 22ను రద్దు చేయాలని, వరదల వలన నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ మండల అధికారులకు అర్జీ ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మార్పుల వెంగల్ రెడ్డి గారు, మండల రైతు సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వరరావు, కే కోటేశ్వరరావు వై నాగేశ్వరరావు ఏ అంకమ్మరావు సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

రైతు, కౌలు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పెదనందిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గత నెల చివరలో కురిసిన భారీ వర్షాల వల్ల పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వరికి పదివేల రూపాయల నష్టపరిహారం ప్రకటించిందని, కానీ వరి సాగు పెట్టుబడికి రూ.50వేల కు పైగా ఖర్చు చేయడం జరిగిందన్నారు. కనీసం పాతికవేలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పంట నష్ట నమోదు గడువు కూడా పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని ప్రభుత్వమే అమలు చేయాలని కోరారు. రైతుల పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరల చట్టం తీసుకురావాలన్నారు. రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంట కాలవలలో పూడికతీత పనులు వెంటనే చేపట్టాలని కోరారు. నల్లమడ వాగు ఆధునీకరణ పనుల నిమిత్తం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలన్నారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగింపునకు అవసరమైన నిధులు కేటాయించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ పి శంకర్ బాబు కు అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు, నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, కౌలు రైతు సంఘం నాయకులు చుక్కా యానాదులు, కాపు వెంకట సుబ్బారావు, దేవరకొండ శ్రీనివాసరావు, పసుపులేటి శేషగిరిరావు,మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పెదనందిపాడులో సెక్రటరీ భాస్కర్‌రావుతో మాట్లాడుతున్న నాయకులు



ఫిరంగిపురంలో


మేడికొండూరులో


కాకుమానులో

కాకుమానులో...

రైతులు కౌలు రైతుల సమస్యలపై వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాకుమాను తహసిల్దార్ బి వెంకట స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మేడికొండూరు సచివాలయ కార్యదర్శికి పంట నష్టపోయిన రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. కౌలు రైతు సంఘ నాయకులు బి రామకృష్ణ మాట్లాడుతూ సాగు చేసే రైతులకు, కౌలు రైతులకు దేవాలయ భూములు సాగు చేసే రైతులకు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ చిన్న శౌరి, కే వెంకటరావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.


పెన్షనర్ల ధర్నాలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఎన్‌సిసిపిఎ జాతీయ నిర్మాణ కార్యదర్శి, ఏపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పోస్టల్, ఆర్‌ఎంఎస్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చంద్రమౌళీ నగర్ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధ్యాక్షులు దర్శి మోహనరావు మాట్లాడుతూ ఎన్‌పిఎస్ పెన్షనర్లకు కూడా సిజిఎహెచ్‌ఎస్ వర్తింపచేయాలన్నారు. ఫ్రీజ్ చేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. ధర్నాలో వి.మోహనరావు, సిహెచ్ కోటేశ్వరరావు, ఎ.వెంకటప్పయ్య, ఘోష్, కె.వెంకటేశ్వరరావు, తిరుమలరావు, రషీద్, సిహెచ్.హనుమంతరావు, పెన్షనర్లు పాల్గొన్నారు.

కార్మికుల సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

వరద ముంపుతో మునిగిపోయిన విజయవాడలో పనిచేయడానికి మంగళగిరి నుండి మున్సిపల్ కార్మికులను అక్కడికి తీసుకు వెళ్ల పని చేయించారు. వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఆలిం భాషను ఆయన కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ యూనియన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. విజయవాడ వరదల్లో పనిచేసిన కార్మికులు అనారోగ్యానికి గురయ్యారని వారికి బట్టలు, సెలవులు, అలవెన్స్ ఇవ్వాలని కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ విన్నవించినప్పుడు అలవెన్స్, బట్టలు సెలవులు ఇస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందని, ఇంతవరకు అమలు జరగలేదని వివరించారు. వెంటనే అమలు చేయాలని కోరారు. 21 విలీన గ్రామాల కార్మికులకు రూ.21000 వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, చెప్పులు, సబ్బులు నూనె ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిటీ కార్యదర్శి ఎస్ ఎస్ చంగయ్య, యూనియన్ నాయకులు ఎం బాలాజీ, వై శివశంకరరావు, ఎస్ అంజిబాబు, పి పూర్ణ, సుబ్రహ్మణ్యం, టి లక్ష్మి, ఎం వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

30న ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి :సంవత్సరాల తరబడి వైద్య, ఆరోగ్య, మున్సిపల్, విద్యుత్, విద్యా శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఈ నెల 30వ తేదీ గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ప్రకాష్‌నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఒకే రకమైన విధులు నిర్వర్తిస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం 30న చలో గుంటూరు కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కె.వెంగమ్మ, కామాక్షి, బూరుగ వెంకటేశ్వర్లు, స్టీవెన్, వై.యొహోషువా, ఆశీర్వాదం, శాస్త్రి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని :గ్రామపంచాయతీలలో టెండర్ కార్మికులకు టెండర్ ముగిసి ఆరు నెలలు గడుస్తున్న నేటికీ టెండర్ ప్రతిపాదనలు పంపించలేదని పెదకాకానిలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి 30వ తేదీన గుంటూరులో నిర్వహించే ర్యాలీ, ధర్నా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పి ఆదిలక్ష్మి, పాలిపోగు సుజాత, కే రాజకుమారి తదితరులు పాల్గొన్నారు

పుష్కరాల బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

గత పుష్కరాల సందర్భంగా పేదలకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాడేపల్లి పట్టణంలోని సిపిఎం కెఎల్ రావు కాలనీ శాఖ తీర్మానించింది. బుధవారం వెంపాటి సామ్యేలు అధ్యక్షతన స్థానిక మేకా అమరారెడ్డి భవన్‌లో శాఖ సమావేశం నిర్వహించారు. గత పుష్కరాల సందర్భంగా కృష్ణానది ఒడ్డున ఉన్న సుమారు 130 కుటుంబాలను అక్కడ నుంచి తరలించి శాశ్వత ఇళ్లస్థలాలు, పట్టాలు ఇస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదని తెలిపారు. హామీనిచ్చి పది సంవత్సరాలు గడిచినా, రెండు ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కారానిని నోచుకోలేదన్నారు. కొండ, ఇరిగేషన్, పోరంబోకు స్థలాల్లో ఉంటున్న పేదలకు ఎక్కడున్న వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డిప్రసంగించారు. కట్టా మేరి శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చదువుతోపాటు కంప్యూటర్ శిక్షణ కూడా అవసరం

మోటూరు ట్రస్ట్ కార్యక్రమంలో ఐటిసి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ప్రస్తుత ఆధునిక సమాజంలో చదువుతో పాటే, కంప్యూటర్ శిక్షణ కూడా చాలా అవసరం అని ఐటిసి పి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం ఎంటిఎంసీ పరిధిలోని కొలనుకొండ జాతీయ రహదారి వద్ద ఉన్న, మోటూరు ట్రస్ట్ కార్యాలయంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన రెండవ బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ఎక్కడ ఏ సమాచారం కావాలన్నా, గూగుల్ సెర్చ్ చేయాలన్నా, కంప్యూటర్‌లో శిక్షణ పొంది ఉండాలని అన్నారు. మోటూరు ట్రస్ట్ తక్కువ ఫీజుతో, కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో కంప్యూ టర్ శిక్షణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ మోటూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే కుటుంబ న్యాయ సలహా కేంద్రాలు, మెడికల్ క్యాంపులు నిర్వహించడం, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో చిన్నపిల్లలకు లైబ్రరీ, కథలు చెప్పుకుందాం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఐద్వా రాష్ట్ర ట్రెజరర్ వి సావిత్రి మాట్లాడుతూ తాడేపల్లి మండలంలోని కొలనుకొండ, తాడేపల్లి పట్టణం అమరారెడ్డి భవన్‌లో ఇప్పటికే కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుప రుచుకునేందుకు ఈ కంప్యూటర్ శిక్షణ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, నాయకులు పి గిరిజ, ఉష, సుధా, జి అమలాశ్రీ, టి శ్రీదేవి పాల్గొన్నారు.





నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న అక్బర్ అలీ, ఉపాధ్యాయులు

ఓపెన్ స్కూల్ విద్యను ఉపయోగించుకోండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దూర విద్య ద్వారా పదో తరగతి,ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేయడానికి మంచి అవకాశం ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తుందని ఓపెన్ స్కూల్స్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎన్.అక్బర్ అలీ అన్నారు. అడ్మిషన్ల పెంపుదల ప్రక్రియలో భాగంగా సత్తెనపల్లి మండలం నందిగామ జెడ్‌పి పాఠశాలలో ఓపెన్ స్కూల్ సెంటర్‌ను రాష్ట్ర కో-ఆర్డినేటర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా పాఠశాలల వారీగా పదవ తరగతి తప్పిన, మధ్యలో బడి మానివేసిన వారిని సంప్రదించి అడ్మిషన్ చేయాలని కోరారు. ఎంఇఒ ఎ.శ్రీనివాసరావును కలిసి ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అడ్మిషన్‌ల ప్రక్రియను వేగవంతం చేయడంలో సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ కో-ఆర్డినేటర్ షేక్ అక్బర్ వలి బుధవారం ఆవిష్కరించారు. 10, ఇంటర్ తరగతుల అడ్మిషన్లు కూడా ప్రారంభించారు. చదువు మధ్యలో మానేసిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 టి.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం నులిపురుగుల నివారణ మందుల (ఆల్‌బెండజోల్)ను పంపిణీ చేశామని హెచ్‌ఎం కె.సుధ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎ.నీలిమ, ఎన్.అంజమ్మ, ఎఎన్‌ఎం ధనలక్ష్మి, ఆశా కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.



వికలాంగులకు ఉపకరణాలు అందజేత

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి, వినుకొండ మండలాల్లోని 100 మంది వికలాంగులకు ఉపకరణాల పంపిణీని బొల్లాపల్లి మండలం వెల్లటూరులో ఎన్ఐఎల్‌డి ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఝాన్సీ రాణి, కమిట్మెంట్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ జి.లీలావతి హాజరై ఉపకరణాలను అందించారు. అభిమన్యు కుమార్, సుదీప్, దస్తయ్య, ఝాన్సీ పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండగ చేసేందుకే పొలం పిలుస్తోంది



ప్రజాశక్తి - వినుకొండ

రైతులకు వ్యవసాయం ఒక పండగలా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్యమస్ఫూర్తితో నిర్వహిస్తోందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోందిలో భాగంగా బుధవారం వినుకొండ మండలం ఉమ్మడివరంలో పొలం పిలుస్తోంది పోస్టర్లను ఎమ్మెల్యేతోపాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, అధికారులు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, తైవాన్ స్ప్రేయర్లు, వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, టార్పాలిన్లు రైతులకు అందిస్తామన్నారు. జగన్ పాలనలో రద్దు చేసిన రైతు సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు. సూక్ష్మ పోషకాలను ఉచితంగా అందిస్తామన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేకుండా చర్యలు తీసుకుంటామని, పంటలకు మద్దతు ధరలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకుల శ్రీనివాసరావు, ఆంజనేయులు, ఏడుకొండలు, రత్తయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు.



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం మాచవరంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పంట దిగుబడిని పెంచేందుకు రైతులకు వ్యవసాయాధికారులు సహకరిస్తారన్నారు. నరసరావుపేట మండలంలోని ములకలూరు, పెద్దరెడ్డిపాలెం గ్రామాల్లో పత్తి పొలాలను డాట్ సెంటర్ డిడిఎ ఎం.శివకుమారి, ఎడిఎ పి.మస్తానమ్మ, మండల వ్యవసాయ శాఖాధికారి వి.నరేంద్రబాబు సందర్శించారు. యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ప్రతి ఏడాది ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేసుకోవాలన్నారు. సేంద్రియ ఎరువులను అధికంగా ఉపయోగించాలని చెప్పారు.



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఈ-క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేసుకోవాలని రైతులకు పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ సూచించారు. కొమెరపూడిలో లాం ఫాం శాస్త్రవేత్త ఎం.వెంకట రాములుతో కలిసి పొలం పిలుస్తోందిలో పాల్గొన్నారు. పత్తి పూత, కాయ దశలో ఉందని, గులాబి రంగు పురుగు ఉనికిని గమనించేందుకు ఎకరానికి 4 నుండి 8 లింగాకర్షక బుట్టలు అమర్చాలని సూచించారు. పురుగులను గుర్తింస్తే చేపట్టాల్సిన నివారణ చర్యలను వివరించారు. భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు ఫాస్ఫరస్ సాల్యూబులైజింగ్ బ్యాక్టీరియా అయిన జీవన ఎరువులు వాడినట్లయితే భూమిలో అలభ్య స్థితిలో ఉన్న ఫాస్ఫరస్ ఎరువును లభ్య స్థితిలోకి తీసుకు వస్తుందన్నారు.మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మురికిపూడి, రామచంద్రాపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి.శ్రీలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ దీప్తి మాట్లాడుతూ పశువులలో గాలికుంటు వ్యాధి, గొంతు వాపు వ్యాధి, గొర్రెల్లో వాక్సినేషన్, సూడు గేదెల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, పొదుపు వ్యాధి గురించి వివరించారన్నారు. మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ బాబురావు మాట్లాడుతూ పత్తి కొనుగోలు విధానాన్ని వివరించారు. భూసార పరీక్షలు, వేప కషాయం తరారీపై నరసరావుపేట ఎడిఎ మస్తానమ్మ అవగాహన కల్పించారు. బి.శివకుమారి, జె.నాగార్జున, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖాధికారి శాంతి రైతులతో సమావేశమయ్యారు. పత్తిలో రసం పీల్చుపురుగుల నివారణ, గులాబీ రంగు పురుగు యాజమాన్య పద్ధతులను వివరించారు. పత్తిలో పూత, కాయ రాలకుండా బోరాన్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డుల ఆవశ్యకతను చెప్పారు. కన్నెగండ్ల సర్పంచ్ కోరంపల్లి వెంకట్రామయ్య, వి.శివయ్య, ఉద్యాన సహాయకులు వి. మధుసూదనరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కరాలపాడు, చెన్నాయపాలెంలో పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకుల బి.శ్రీకృష్ణదేవరాయలు, మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, ఉద్యాన అధికారి వై.మోహన్ వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. బిందు, తుంపర సేద్యం పై ఆసక్తి ఉన్న రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు సబ్సిడీలో అందిస్తామన్నారు. కావాల్సిన వారు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పొలాలను పరిశీలించారు. తెగుళ్ల నివారణపై వివరించారు. ఎంపిపిఒ పి.వెంకటగోపి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి బెల్లంకొండ

ఎమ్మాజీగూడెం, మన్నెసుల్తాన్‌పాలెం గ్రామాల్లో పత్తి, కంది పైర్లను వ్యవసాయ అధికారి డి.క్రిష్ణయ్య, ఇతర అధికారులు పరిశీలించారు. పంటల నిల్వపై మార్కెటింగ్ శాఖ సిబ్బంది రఫి వివరించారు. పంటలను మార్కెట్ యార్డులో నిల్వ చేసుకుంటే రైతుబంధు పథకం కార్డు ద్వారా 6 నెలలకు రుసుము లేకుండా, తరువాత 12 శాతం వడ్డీతో నిల్వ చేసుకోవచ్చని చెప్పారు. రుణమూ పొందొచ్చన్నారు. పశువైద్యాధికారి బాలకృష్ణారెడ్డి గాలికుంటు వాక్సిన్, కృత్రిమ గర్భధారణ, పశు పోషణ గురించి వివరించారు. పామ్ ఆయిల్ తోటల యాజమాన్యం,తోటలు పెంచుటకు గల రాయితీలను పర్యవేక్షణ అధికారి నవీన్ తెలిపారు. సిబ్బంది సాయికిరణ్, ఆశాబి, రైతులు పాల్గొన్నారు.

ఎంఎఎం విద్యార్థుల వరల్డ్ ఫార్మసిస్ట్ డే ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పరిధిలో గల ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో బుధవారం వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా కళాశాల ప్రాంగణం నుంచి కేసనపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ సందర్భంగా కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ కమ్యూనిటీ సర్వీస్‌లో ఫార్మసిస్ట్ పాత్రపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఈ ఏడాది యొక్క థీమ్ అని చెప్పారు. ఫార్మసిస్టులు ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాదరావు తెలిపారు. ర్యాలీ అనంతరం 'సమాజంలో ఫార్మసిస్టుల పాత్ర'పై కాలేజీలో సదస్సు నిర్వహించారు. వసంత్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బండ్ల రామచంద్ మాట్లాడుతూ ఫార్మసిస్టులు ఔషధ నిపుణులని, రోగులకి డాక్టర్‌కి మధ్య వారధిగా ఫార్మసిస్టులు



ఉంటారని అన్నారు. రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ యొక్క నియమ, నిబంధనలు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ చెరుకూరి మాల్యాద్రి, ఫార్మసీ ఆఫీసర్స్ బి.సురేష్‌బాబు, దొప్పలపూడి అశ్వినీని సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.నరసింహరావు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుంగిన ఆర్ అండ్ బి రహదారి



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి, లక్కరాజుగార్లపాడు రోడ్డులో ఆర్ అండ్ బి రోడ్డు కుంగిపోయింది. రక్షితనీటి చెరువు సమీపంలో రోడ్డు కుంగిపోయి ప్రమాద భరితంగా మారడంతో వాహనదారులు భయపడుతున్నారు. లక్కరాజుగార్లపాడు నుండి సత్తెనపల్లికి వివిధ పనులు, వ్యాపారాలు కోసం నిత్యం వచ్చి పోతుంటారు. రోడ్డు మార్జిన్‌లో ఉన్న మట్టి కుంగిపోవటంతో రోడ్డుపై గుంటలు ఏర్పడ్డాయి. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు సత్వరం మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు రూ.6 కోట్ల అవినీతిపై విచారణ చేయిస్తాం

ప్రజాశక్తి - వినుకొండ

తిరుపతి లడ్డూ విషయంలో ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో అన్యమతస్తులను, దొంగలను పెట్టారని, దోపిడీ చేశారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ వినుకొండ కొండ చుట్టూ గిరి ప్రదర్శన రోడ్ అంటూ నాడు మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రూ.6 కోట్లు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కొండ చుట్టూ భూములు కొని వాటికి విలువ పెంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు బ్రహ్మనాయుడు మునిసిపల్ సాధారణ నిధుల నుండి రూ.6 కోట్లు ఖర్చు చేయించారని అన్నారు. ఈ అంశాన్ని చెప్పి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి బహిరంగ సభలో వాపోయారని గుర్తు చేశారు. నాడు జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేయిస్తామన్నారు. ఫుట్ రోడ్డు, కొండపై ఆలయ నిర్మాణానికి సిఎం చంద్రబాబు నిధులు కేటాయించినట్లు తెలిపారు. షాదీ ఖానాకు రూ.3.5 కోట్లు, టిటిడి కళ్యాణమండపానికి రూ.3 కోట్లు, రోడ్లు డ్రెయినేజీ నిర్మాణాలకు, ఉపాధి హామీ ద్వారా రూ.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులను త్వరలోనే చేపడతామన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పివి సురేష్‌బాబు, పూర్ణ, మురళి పాల్గొన్నారు.

బోర్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-తాడేపల్లి



తాడేపల్లి పట్టణంలోని 7, 10 వార్డుల్లో పాడైపోయిన రోడ్లకు మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది బుధవారం మరమ్మతులు నిర్వహించారు. తాడేపల్లి పట్టణంలో ఇలా పాడైపోయిన బోర్లు దాదాపు 30 దాకా ఉన్నాయి. మిగతా బోర్లను కూడా మరమ్మతుల చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎంటిఎంసి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నందం, కందులకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీయ సంక్షేమం అండ్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన నందం అబద్దయ్య, డైరెక్టర్ గా నియమితులైన కందుల నాగార్జునలను టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం 5, 6 ,7, 9 వార్డుల దేశం తమ్ముళ్లు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అబద్దయ్య, నాగార్జునలను శాలువాలతో సన్మానించి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా అవార్డుల దేశం నాయకులు అన్నం నాగ బాబు, జొన్నాదుల రామాంజనేయులు, నాయుడు సుబ్బారావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, నయనాల లావణ్య, అనుమోలు శ్రీను, గర్రా నాగరాజు, బిర్రా నాగరాజు, పొట్ల బత్తుని నరసింహారావు, ఆదినారాయణ, సాంబశివరావు పాల్గొన్నారు.



కందుల నాగార్జునను సత్కరిస్తున్న సొసైటీ ప్రతినిధులు

ప్రజాశక్తి - మంగళగిరి

లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ పీఆర్వో కందుల నాగార్జున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు కావడం తమ సంస్థకు గర్వకారణమని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సాయంత్రం మంగళగిరి షరాఫ్ బజార్లో గల ఎల్ ఎన్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో నాగార్జునకు సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలోపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కందుల నాగార్జునను లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ తరపున అధ్యక్ష, కార్యదర్శులు గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు లతోపాటు సొసైటీ డైరెక్టర్లు చెల్లూరి సత్యనారాయణ, కౌతరపు రమేష్, జొన్నాదుల బాలకష్ణ, దామర్ల సతీష్, నందం ఆదినారాయణ, గుండా గణపతి, చెరుకు పూర్ణ, గొట్టుముక్కల పెదరాజు, మునగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే చిత్తడిగా రోడ్లు

ప్రజాశక్తి-తాడేపల్లి



బుధవారం తాడేపల్లిలో కురిసిన చిన్నపాటి వర్షానికే ప్యారీ కంపెనీ వద్ద గల రోడ్డు చిత్తడిచిత్తడిగా మారాయి. ఈ రోడ్డు అంతకు ముందే గుంతలు పడి పాడైపోయింది. దీంతో వర్షం వస్తే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డు చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తుంది. రైల్వే గేటు మీదుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు సమీపంలోనే జిల్లా పరిషత్ పాఠశాలకు వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బుసకతో నాసిరకంగా పనులు చేసి తప్పుకున్నారు. తరువాత మరో కాంట్రాక్టర్ వచ్చి పనులు చేశారు. రోడ్డు బాగుపడిందని సంతృప్తి పడిన వాహనదారులకు ఆ ఆనందం కొద్ది రోజులు మాత్రమే మిగిలింది. రెండో సారి వేసిన రోడ్డు కూడా పాడైపోవడంతో పెద్ద గుంతలు పడ్డాయి. గుంతలను తప్పించుకోవడానికి వాహనదారులు ఒక్కోసారి ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



అమర వీరులకు నివాళి అర్పిస్తున్న నాయకులు

మోడీ పాలనలో మహిళలపై పెరిగిన దాడులు


ప్రజాశక్తి-గుంటూరు

మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం హిందుత్వ ఫాసిస్ట్ విధానాలను, మహిళా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు పి.టాన్యా విమర్శించారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ బుధవారం స్థానిక అరండల్ పేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా టాన్యా మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులకు రక్షణ లేదని, అత్యాచారాలు, హత్యలు, లైంగిక దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ హయాంలో 2016-21 సంవత్సరాల మధ్య మహిళలపై నేరాలు 26.35 శాతం పెరిగాయని నేషనల్ క్రైమ్ బోర్డ్ రిపోర్ట్ తెలిపిందని అన్నారు. మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలున్నా అవి ఏమాత్రం రక్షించలేకపోతున్నాయన్నారు. రెండు దశాబ్దాలకుపైగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల బిల్లు చట్ట రూపం దాల్చినా ఆచరణలో అమలు జరగకుండా కేంద్రం మోకాళ్లడ్డు పెట్టిందని అన్నారు.సమస్యల నుండి ప్రజలను పక్కదారి పట్టించడానికి జమిలి ఎన్నికలు అంటూ నాటకాలు ఆడుతూ ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని విమర్శించారు. ఈ సందర్భంగా సమావేశానికి ఎస్.ఏసమ్మ, పి.అనసూయ , పి.విజయ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముందుగా పిఓడబ్ల్యూ జెండాను సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏసమ్మ ఎగురవేశారు. మహిళ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా శీలం ఏసమ్మ, ప్రధాన కార్యదర్శిగా పి.అనసూయ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి విజయ, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్రీదేవి, కోశాధికారిగా ఎస్.కె రజియా, 13 మందితో కార్యవర్గం ఎన్నికైంది. సమావేశాల్లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు టి ప్రకాష్ , ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.భీమశంకర్ తదితరులు ప్రసంగించారు.

ప్రభుత్వానికి మహిళా మండలి భవనం అప్పగింత

ప్రజాశక్తి-తెనాలి

సుదీర్ఘకాలంగా మహిళా మండలి కార్యకలాపాలకు ఉపయోగించిన భవనాన్ని బుధవారం ప్రభుత్వానికి రిజిష్టర్ చేశారు. రాష్ట్ర పౌరసరఫరా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో మహిళా మండలి అధ్యక్షురాలు ముద్దన కస్తూరిభాయి చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిందీ. పట్టణంలో మహిళలు వివిధ అంశాలపై సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు దాదాపు 1967 ప్రాంతంలో భవనాన్ని సమకూర్చుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ వారి కార్యకలాపాలతో పాటు, ఏవైనా ఇతర ప్రజాసంఘాలు కార్యక్రమాలు నిర్వహిచుకోవటానికి కూడా మహిళా మండలి బృందం సహకరించింది. ప్రస్తుతం అనుకున్నంత విస్తృతంగా కార్యక్రమాలు లేకపోవటం, ఇతర కారణాలతో భవనాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని మహిళా మండలి బృందం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆ భవనాన్ని రిజిస్టర్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఎంతో మంచి మనసుతో కస్తూరిభాయి, మహిళా మండలి బృదం చేసిన త్యాగం గొప్ప దన్నారు. భవనాన్ని భవిష్యత్‌లో ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా కస్తూరిభాయితోపాటు మహిళా మండలి బృందాన్ని సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ, సబ్ కలెక్టర్ అంజనా సింహ, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, సీనియర్ న్యాయవాది వెలినేని రాఘవయ్య, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ పత్రాలు చూపుతున్న మంత్రి నాదెండ్ల, కస్తూరిభాయి తదితరులు

కెఎల్‌యులో సిబ్బందికి ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న ఆచార్యులకు, ఉద్యోగులకు యూత్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో విజయవాడలోని ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు బుధవారం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊపిరితిత్తులు, గుండె, ఎముకలు, కీళ్ల సంభందిత వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణుల చేత పరీక్షలు నిర్వహించారని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించేందుకు ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.బాలకృష్ణ, ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు డాక్టర్ భరత్ చంద్ర, గుండె సంబంధిత వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రసాద్ రెడ్డిలతో పాటు ఆస్టర్ రమేష్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్సిటీ వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు విద్యార్ది సంక్షేమ విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ కె.సుబ్బారావు



పేదలకు ఉచిత వైద్యశిబిరం - దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన ఫ్రూట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కడవరికాల సందేశం ఆధ్యాత్మిక మాసపత్రిక సిల్వర్ జూబ్లీ సందర్భముగా బుధవారం రూరల్ గ్రామం పెదరావూరు చిన్నపల్లెలో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు మాసపత్రిక సంపాదకులు తుమ్మల ప్రశాంత రాజు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



ఎస్‌పి బాలు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివేక సిబ్బంది

ఎస్పీ బాలు గాత్రం అజరామరం

ప్రజాశక్తి - తెనాలి

గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం గాత్రం అజరామరం అని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక నాజరుపేట వివేక మహిళ జూనియర్ కళాశాలలో బుధవారం బాలసుబ్రమణ్యం వర్ధంతి సభ నిర్వహించారు. వివేక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ వివిధ భాషలలో 43 వేలకు పైగా పాటలు పాడిన బాలసుబ్రమణ్యం ప్రజలందరి అభిమాన గాయకుడిగా చెప్పారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెనాలి కల్చరల్ ఫిలిమ్స్ సొసైటీ కార్యదర్శి బొల్లిముంత కష్ణ, ప్రముఖ గాయకుడు నీలాంబరం ను సత్కరించారు. కార్యక్రమంలో వివేక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రామరాజు, పలువురు కళాకారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సంగీత విభావరి నిర్వహించారు.

స్వర్ణాంధ్ర-2047పై అభిప్రాయాల సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాలలో అభివృద్ధి చేసే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ కె శకుంతల పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరి పట్టణం టిప్పర్ల బజార్‌లోని షాదిఖానాలో ఎంటీఎంసీ అధ్యక్షతన స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి సచివాలయాల పరిధిలో సభ నిర్వహించారు. 2047 విజన్ ప్లాన్‌పై ప్రజల నుంచి సూచనలు, అభిప్రా యాలు సేకరణ చేపట్టారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవ గౌడ్, మైనార్టీ నాయకురాలు షేక్ రియాజ్ బేగం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి నవోదయ కాలనీలో 2047 విజన్ ప్లాన్ పోస్టర్‌ను ఎంటిఎంసి డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్ బుధవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ఎం.సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, కేళి వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, చిన్నపోతుల చిన్నా, వేణుగోపాలరెడ్డి, కె.వెంకటేశ్వరరావు, జనసేన అధ్యక్షులు ఎ.తిరుపతిరావు, ఇ.పెంచలయ్య, మురళి, రాజేష్ పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

చిప్స్‌లో ..

ప్రజాశక్తి-గుంటూరు : ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో గత రెండ్రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు బుధవారం ముగిశాయి. మొదటిరోజు చౌడవరంలోని లలితానగర్‌లో మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించి సీనియర్ సిటిజెన్స్, ప్రజలకు బిపి, షుగర్ మొదలైన పరీక్షలు నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు. రెండో రోజు డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో డాక్టర్ డి.సందీప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ఓబులునాయుడు పాలెంలో ర్యాలీ నిర్వహించి సమాజంలో ఫార్మసిస్టుల పాత్ర, మందుల వాడకం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమాలను ఎన్‌ఎస్‌ఎస్ విభాగాధిపతి డాక్టర్ జంపని సుబ్బారావు పర్యవేక్షించారు.


వివిధ పోటీల్లో బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

చలపతి ఫార్మసీలో..

ప్రజాశక్తి-గుంటూరు :లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో బుధవారం ప్రపంచ ఫార్మశిస్ట్ డే సందర్భంగా కళాశాలలోని ఐపిఎ లాంశాఖ వారు, చలపతి పూర్వ విద్యార్థుల సంఘం, ఐయస్‌పిఓఆర్ అమరావతి చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్యాన్ని మెరుగుపరచటంలో ఔషధ శాస్త్రవేత్త, ఫార్మశిస్టుల పాత్రను అందరికీ తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ ఫార్మశిస్ట్ డే ను నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'ఔషధ ప్రతిచర్య యొక్క గుర్తింపు, అంచనా' పేషెంట్ కౌన్సిలింగ్, ప్రీ క్లినికల్ నాలెడ్జిపై అంచనా అంశాలపై పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

హిందూ ఫార్మసీలో..

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ అమరావతి బ్రాంచ్ వారు వరల్డ్ ఫార్మసిస్ట్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐపిఎ కార్యదర్శి ఫార్మాస్యూటికల్ ఎనాలిసిస్ విభాగాధిపతి డాక్టర్ పి.నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ ఫార్మసిస్ట్ డే ప్రాముఖ్యతను వివరిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాలలో వినియోగించే మందులలో 50శాతం మనదేశంలోనే తయారవుతున్నాయని తెలిపారు. ముఖ్య అతిథి జిజిహెచ్ చీఫ్ పార్మసిస్ట్ ఎస్.పద్మనాభం మాట్లాడుతూ ప్రథమ చికిత్స, వాక్సిన్ నిల్వ చేసే పద్ధతులు, మందుల పంపిణీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫార్మసిస్ట్ మీటింగ్ గ్లోబల్ హెల్త్ నీడ్స్ అనే అంశంపై నిర్వహించిన వీడియో ప్రెజెంటేషన్ పోటీలలో విజేతలకు నగదు బహుమతి, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



జిజిహెచ్ చీఫ్ ఫార్మసిస్ట్ పద్మనాభంను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో..

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపె.సర్ ఏ. ప్రమీల రాణి గ్లోబల్ హెల్త్ నీడ్స్ అనే అంశంపై ప్రసంగించారు. నేడు సమాజంలో ఫార్మసిస్టుల సేవ ఎంతో ప్రాముఖ్యమైనదని, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, వ్యాధి నిరోధక టీకాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సులభమని తెలిపారు. ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భ ంగా విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియటజేశారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థు టలకు (వ్యాసరచన , వక్తృత్వ) పోటీలను నిర్వహించు టకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమములో డాక్టర్ యు. అన్నపూర్ణ , డాక్టర్ ఎస్. కే. మస్తానమ్మ , డాక్టర్ కే.సుజనా , డాక్టర్ ఎం.గాయత్రి రమ్య , కె. విజయ్ కిషోర్ పాల్గొన్నారు.



న్యూరో వైద్యుల పాత్రకీలకం

జిజిహెచ్ స్ట్రోక్ యూనిట్‌కు ఐఎస్‌ఒ సర్టిఫికెట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రస్తుత పరిస్థితుల్లో న్యూరో వైద్యుల పాత్ర ఎంతో కీలకంగా మారిందని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఇటీవల గుంటూరులో నిర్వహించిన న్యూరో సైంటిస్టుల సదస్సు విజయవంతం కావడంతో ఆ విభాగం అసోసియేషన్ ప్రభుత్వ ఆసుపత్రి న్యూరాలజీ, న్యూరోసర్జరీ విభాగాలకు నాలుగు లక్షల విరాళాన్ని అందించారని న్యూరాలజీ విభాగం ఈ మొత్తాన్ని విద్యాపరమైన అవసరాలకు, ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేయడానికి ఉపయోగించారని ఆయన చెప్పారు. బుధవారం న్యూరాలజీ సమావేశం మందిరం లో విరాళం అందచేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. న్యూరాలజీ విభాగానికి రెండు లక్షలు, న్యూరోసర్జరీ విభాగానికి మరో రెండు లక్షలు అందించడం సంతోషమని ఆయన అన్నారు. డాక్టర్ తారకనాథ్, డాక్టర్ విజయ





ఆసుపత్రి అభివృద్ధికి ఎంతో సేవలు అందించారని ఆయన చెప్పారు. కార్యక్రమం లో న్యూరాలజీ హెచ్‌ఒడి డాక్టర్ యు.అరుణ కుమారి న్యూరోసర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ సత్యనారాయణ మూర్తి, సహాయ ప్రొఫెసర్లు డాక్టర్ బిందు నర్మద, డాక్టర్ భార్గవి దేవి న్యూరో సైంటిస్టుల సంఘం గుంటూరు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ తారకనాథ్, డాక్టర్ విజయ, డాక్టర్ శివరామ కృష్ణ , డాక్టర్ వీరమ్మ పాల్గొన్నారు.

న్యూరాలజీ విభాగంలోని స్ట్రోక్ యూనిట్‌కు ఐ ఎస్ ఓ స్టాండర్డ్ సర్టిఫికేషన్ లభించింది. సర్టిఫికెట్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, ఏపీ ఎన్ ఎస్ ఏ , గుంటూరు విభాగం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రామ్ తారకనాథ్, డాక్టర్ పి. విజయ, డాక్టర్ శివరామ కృష్ణ, డాక్టర్ కె.వి.వి సత్యనారాయణ మూర్తి , డాక్టర్ వీరమ్మ, డాక్టర్ అరుణ అందుకున్నారు. విద్యా కార్యక్రమాలు, పేద ప్రజలకు అంకితభావంతో సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ఈ రెండు విభాగాలను డాక్టర్ కిరణ్ కుమార్ ప్రశంసించారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి చలపతి విద్యార్థి

ప్రజాశక్తి-గుంటూరు

యువ సర్టిఫైడ్ ఎథికల్ హ్యార్‌గా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్న చలపతి ఇంజినీరింగ్ కాలేజి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విత్ సైబర్ సెక్యూరిటీ విభాగం విద్యార్థి సిద్ది అజయ్ భాస్కర్‌ను కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు బుధవారం అభినందించారు. అజయ్ భాస్కర్ 2024 ఆగస్టు 29న ఈసీ కౌన్సిల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన పరీక్షలో 125 మార్కులకుగాను 124 మార్కులు సాధించి 19 సంవత్సరాలకే భారత దేశంలో యువ సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్‌గా నిలిచారన్నారు. దీనిని ఇండియా బుక్ ఆప్ రికార్డ్సు వారు గుర్తించి బుక్‌లో నమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా వైవి.ఆంజనేయులు, సెక్రెటరీ వై.సుజిత్, ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్ర శేఖర్, ఐటి విభాగాధిపతి జె.భార్గవ్ అజయ్ భాస్కర్‌ను అభినందించారు.


అజయ్‌భాస్కర్‌ను అభినందిస్తున్న వై.వి.ఆంజనేయులు తదితరులు

ఆర్‌విఆర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి విద్యార్థికి చదువుతోపాటు సామాజిక సేవా దృక్పథం అవసరం అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఆర్‌విఆర్‌లో నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవంలో 800 మంది విద్యార్థులు వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలాపనం, సాంస్కృతిక పోటీలలో పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే వివిధ ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్‌లలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రకృతి వైపరీతాల్లో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ప్రతిభను కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్ కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ మద్దినేని సుధాకర్, డాక్టర్ కె.ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

కళ్లం కాలేజీలో కోడింగ్ ఛాలెంజ్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : కళ్లం ఇంజినీరింగ్ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించిన కోడింగ్ చాలెంజ్ పోటీలు ముగిశాయి. ఈ పోటీల్లో ఇంజినీరింగ్, ఎంసిఎ విద్యార్థులు దాదాపు 400 మంది పాల్గొని, వివిధ దశలలో పోటీ పడి మూడు టీం సభ్యులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీలను ప్రముఖ కోడింగ్ ప్లాట్‌ఫాం కోడ్ తంత్ర వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, కళాశాల ఇన్నోవేషన్ సెల్ అధ్యక్షులు డాక్టర్ శివ రామకృష్ణ, కోడింగ్ చాలెంజ్ పోటీల కన్వీనర్ డాక్టర్ పిఎల్.మాధవరావు, డాక్టర్ బి.శ్రీకాంత్, డాక్టర్ బి.బిందు మాధవి, డాక్టర్ కె.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పోటీల్లో విజేతలతో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు



వరద బాధితులకు విజ్ఞాన్స్ గృహ సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు బుధవారం తాడేపల్లిలోని వరద బాధితులకు రూ.5 లక్షల విలువగల గృహసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాగ్రి తరలించే వాహనాన్ని వర్సిటీలో విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఇటీవల వరద ప్రాంతాల్లో ముంపునకు గురైన తాడేపల్లి మండలంలోని నులకపేట సమీప ప్రాంతాల్లోని 500 కుటుంబాలకు గృహ సామాగ్రి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో 300 మంది ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ ఆర్‌సెట్ ప్రత్యేక కేటగిరీల కౌన్సెలింగ్ పూర్తి

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బుధవారం ఏపీ ఆర్ సెట్ 2024 ప్రవేశాల్లో భాగంగా ప్రత్యేక కేటగిరీల అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని వర్సిటీ హెల్ప్ లైన్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ పి. బ్రహ్మాజీరావు తెలిపారు. వర్సిటీలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఏపీ ఆర్ సెట్ ప్రవేశాల కన్వీనర్ పి.సి. వెంకటేశ్వర్లు ప్రత్యేక పరిశీలకులుగా పాల్గొన్నారు. ప్రత్యేక కేటగిరీలుగా ఉన్న ఎన్‌సిసి, పీహెచ్, స్పోర్ట్స్, క్యాప్ కేటగిరీల అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు పరిశీలనకు హాజరయ్యారు. మొత్తం 105 మంది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకున్నారు. పరిశీలనలో ఎన్సీసీ వ్యాయామ విద్య, మెడికల్ అధికారులు, క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో బాల్య వివాహాల నిర్మూలన-ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాత్ర అంశంపై ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాలు గడిచిన ఎనిమిది రోజులుగా జరుగుతున్న సందర్భంగా ఈ పోటీలో నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సిహెచ్ రవికుమార్, పుణ్య శేఖర్, ఉమాశంకర్ యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.